ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.06.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పవిత్ర అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైన సందర్భంగా యాత్రికులందరికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.
2. కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ లోని వాస్తవ నియంత్రణ రేఖ వద్ద యుద్ధ ట్యాంకులో శిక్షణ పొందుతున్న ఐదుగురు సైనికులు మరణించారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ , విదేశాల ప్రజలతో తమ మనోభావాలను పంచుకునే 'మన్ కీ బాత్ ' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.
4. ఐసీసీ టి20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలో భాగంగా ఈరోజు ఫైనల్ లో భారత్, సౌతాఫ్రికాతో తలపడుతుంది. ఈ రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం అవుతుంది.

**PM HM-AMARNATH YATRA**

పవిత్ర అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైన సందర్భంగా యాత్రికులందరికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. బాబా బర్ఫానీ దర్శనం , ఆరాధనతో ముడిపడి ఉన్న ఈ యాత్ర శివ భక్తులలో అపారమైన శక్తిని నింపుతుందని సామాజిక మాధ్యమ వేదికలో మోదీ పేర్కొన్నారు. బాబా బర్ఫానీ ఆశీస్సులతో భక్తులందరూ వర్ధిల్లాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. అమర్‌నాథ్ యాత్ర భారతీయ సంస్కృతి , సాంప్రదాయానికి చిహ్నం మని చెబుతూ హోం మంత్రి అమిత్ షా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు . భక్తుల సురక్షిత

ప్రయాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని , భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అమిత్ షా తెలిపారు.

NSD

**J&K: AMARNATH YATRA**

కాశ్మీర్ లోయ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో నెలకొన్న శ్రీ అమర్ నాథ్ పవిత్ర గృహ పుణ్య క్షేత్రానికి వార్షిక తీర్థ యాత్ర ఈ ఉదయం ప్రారంభమైంది. శ్రావణ పౌర్ణిమ దాక 52 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతోంది. భంభం భోలే, హరహర మహాదేవా, భూకేకో అన్, ప్యాసేకో పానీ నినాదాల మధ్య అమర్ నాథ్ యాత్రీకుల రెండవ బ్యాచ్ జమ్మూ బేస్ క్యాంపు నుంచి బయలుదేరి ఈ మధ్యాహ్నానికి కాశ్మీరి వ్యాలీలోకి ప్రవేశించింది. ఇప్పటి వరకు 3 వేల మంది యాత్రికులు పవిత్ర గుహను సందర్శించి పూజలు చేశారని ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు. ప్రతి సంవత్సరం దాదాపు 9 వేల మంది యాత్రికులు సముద్ర మట్టానికి 12 వేల 756 అడుగుల ఎత్తున ఉన్న మంచులింగం దర్శనానికి వెళ్తారు. అనంత్ నాగ్ జిల్లాలోని నన్వాన్ – పహెల్గామ్ మార్గాల మధ్య లేదా గందేర్ బాల్ జిల్లాలోని బల్తాల్ మార్గం ద్వారా అమర్ నాథ్ కు చేరుకుంటారు.

NSD

**REV LADAKH-TANK ACCIDENT**

కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ లోని వాస్తవ నియంత్రణ రేఖ వద్ద యుద్ధ ట్యాంకులో శిక్షణ పొందుతున్న ఐదుగురు సైనికులు మరణించారు. రివర్ క్రాసింగ్ ఎక్సర్ సైజ్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారవర్గాలు తెలిపాయి . సరిహద్దులకు సమీపంలో ఓ నది దాటుతుండగా టీ-72 యుద్ధ ట్యాంకు ప్రమాదానికి గురైందని, అందులో ఉన్న ట్రైనీ సైనికులు, ఓ జేసీవో చనిపోయారని సైనిక వర్గాలు తెలిపాయి. ట్రైనింగ్ లో భాగంగా టీ-72 యుద్ధ ట్యాంకులో ఓ జేసీవో, మరో నలుగురు సైనికులు నది దాటేందుకు ప్రయత్నించారు. అయితే, అకస్మాత్తుగా ఎగువ నుంచి వరద రావడంతో నదిలో నీటి ప్రవాహం పెరిగింది.

దీంతో ట్యాంకు కొట్టుకుపోయింది. ట్యాంకుతో పాటు అందులోని సైనికులు గల్లంతయ్యారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

NSD

**REV. KEJRIWAL-BAIL**

కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐతో మూడు రోజుల కస్టడి ముగియడంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను మద్యం కుంభకోణం కేసులో ఈరోజు ఢిల్లీ కోర్టు జూలై 12 వరకు జ్యుడిషియల్ కస్టడికి పంపింది. ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడుని విచారణ కోసం కస్టడికి ఇవ్వాలని కోరుతూ సిబిఐ చేసిన దరఖాస్తుపై కేజ్రీవాల్ ను జూన్ 25 రౌస్ అవెన్యూ కోర్ట్ 3 రోజుల పాటు సిబిఐ కస్టడికి పంపిన సంగతి తెలిసిందే.

NSD

**GAJENDRA SINGH SHEKHAWAT-CULTURE**

యుగ్ యుగీన్ భారత్ మ్యూజియం దేశ ప్రయాణాన్ని ప్రదర్శిస్తోందని కేంద్ర సంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఈరోజు భారత మండపంలో జరిగిన యుగ్ యుగీన్ భారత్ మ్యూజియం ఇండో – ఫ్రెంచ్ సహకార సామర్థ్య నిర్మాణ వర్క్ షాప్ చివరి రోజున హాజరైన కేంద్ర మంత్రి షెకావత్ మాట్లాడుతూ... ఇది ప్రధానమంత్రి నరేంద్రమోదీ కళల ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ మ్యూజియం దేశంలోని భూత, వర్తమాన, భవిష్యత్ ప్రదర్శిస్తోందని పేర్కొన్నారు. ఈ మ్యూజియం కళను సాకారం చేయడానికి తాను పూర్తిగా కట్టుబడి వున్నానని వాగ్దానం చేశారు. సంస్కృతిక కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ... భారతదేశపు విశిష్టమైన కళలు, సంస్కృతి, వారసత్వ సంపదను చాటిచెప్పేందుకు ఈ మ్యూజియం ఉందని అన్నారు. రాబోయే తరాలకు అది స్ఫూర్తి నిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**JDU SANJAY JHA**

జనతా దళ్ యునైటెడ్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడిగా రాజ్యసభ ఎంపి, పార్టీ నేత సంజయ్ ఝా ఈరోజు నియమితులయ్యారు. **JDU** ఎంపిలు, మంత్రులు, కార్యవర్గ సభ్యులు, ప్రధాన

కార్యదర్శులు, రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్న పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో సంజయ్ ఝా ను ఎన్నుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... 2025 బీహార్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాబోయే కాలంలో పార్టీని విస్తరించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. పార్టీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం ప్రజల అభీష్టానికి నిదర్శనమని అన్నారు. ఈసారి జార్ఖండ్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో JDU కూడా పోటీ చేస్తుందని సంజయ్ ఝా అన్నారు. బీహార్ మంత్రి, JDU నేత అశోక్ చౌదరి మాట్లాడుతూ... బీహార్ కు ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో తమ పార్టీ లోక్ సభ, రాజ్యసభ సభ్యులు ప్రధానమంత్రిని కలసి తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారని అశోక్ చౌదరి అన్నారు.

NSD

**BIHAR CBI NEET**

బీహార్‌లో, నీట్ యూజీ ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులను తదుపరి విచారణ కోసం సీబీఐ ఈరోజు పాట్నాకు తరలించింది. ఈ కేసులో జార్ఖండ్‌లో నిన్న అరెస్టయిన ముగ్గురు నిందితులను వైద్య పరీక్షల నిమిత్తం ఈ మధ్యాహ్నం పాట్నాలోని ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో హజారీబాగ్ ఒయాసిస్ స్కూల్ పరీక్షా కేంద్రం ప్రిన్సిపాల్ ఎహసానుల్ హక్ , వైస్ ప్రిన్సిపాల్ ఇంతియాజుల్ హక్ , స్థానిక జర్నలిస్టు జమాలుద్దీన్‌లను సీబీఐ అరెస్టు చేసింది. నిర్ణీత సీబీఐ కోర్టు నుంచి రిమాండ్ పొందిన తర్వాత, విచారణ కోసం సిబిఐ వారిని పాట్నాకు తరలించింది. బీహార్ పోలీసుల నుండి కేసు దర్యాప్తును స్వీకరించిన తరువాత , CBI బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి ఇప్పటి వరకు ఐదుగురిని అరెస్టు చేసింది.

NSD

**AFGHAN-LANDSLIDE**

ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లోని బదక్షన్ ప్రావిన్స్ లోని ఒక గ్రామంలో ఈరోజు కొండచరియలు

విరిగిపడటంతో ఇద్దరు మరణించ గా, మరో ఆరుగురు మంది గాయపడ్డారు. దీంతో ఈ ప్రాంతంలోని 16 నివాస గృహాలు కూడా దెబ్బతిన్నాయి.

NSD

**VENKAIAH NAIDU:**

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు 75వ జన్మదినం సందర్భంగా ఆయనపై ప్రచురితమైన మూడు పుస్తకాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆవిష్కరిస్తారు. వెంకయ్య నాయుడు లైఫ్ ఇన్ సర్వీస్ అనే శీర్షికతో పాత్రికేయుడు ఎస్. నగేశ్ కుమార్ - సెలబ్రేటింగ్ భారత్ – ది మిషన్ అండ్ మెసేజ్ ఆఫ్ వెంకయ్యనాయుడు అనే శీరిష్కతో ఐవి సుబ్బారావు, మహానేత లైఫ్ అండ్ జర్నీ ఆఫ్ వెంకయ్యనాయుడు అనే పుస్తకాన్ని సంజయ్ కిషోర్ రాశారు.

NSD

<u>సీఎం రేవంత్ రెడ్డి</u>

వరంగల్ ను హైదరాబాద్ తో సమానంగా అభివృద్ధి చేస్తామని, ఇక్కడి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వరంగల్ ను హెరిటేజ్ సిటిగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. వరంగల్, హన్మకొండ జిల్లాల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్ కు సంబంధించి భూ సేకరణ పూర్తి చేయాలని, అందుకు అవసరమైన నిధులకు సంబంధించి నివేదికను అందజేయాలని సూచించారు. తాగునీరు పైప్ లైన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని, నాలాలు ఆక్రమణ పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళికలు రూపొందించాలని కూడా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

SDP

**PM - Mann Ki Baat:**

రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్ ' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ , విదేశాల ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకుంటారు. ఇది ప్రతి నెల ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో భాగంగా 111వ సంచిక. నరేంద్రమోదీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రసారమయ్యే తొలి మన్ కీ బాత్ సంచిక ఇదే. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో ప్రసారమవుతుంది. ఎఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పిఎంఒ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన యూట్యూబ్ ఛానెళ్ళలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. మన్ కీ బాత్ హిందీ ప్రసంగం ప్రసారమైన వెంటనే తెలుగులో ఆకాశవాణి అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**CRICKET**

ఐసీసీ టి20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలో భాగంగా ఈరోజు ఫైనల్ మ్యాచ్ లో భారత్, సౌతాఫ్రికాతో తలపడుతుంది. ఈరోజు రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం అవుతుంది . సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్ ను 68 పరుగులు తేడాతో ఓడించి భారత్ ఫైనల్ కి చేరుకుంది.

**NSD**

**WOMEN'S TEST**

చెన్నైలోని M.A. చిదంబరం స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న మహిళల టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది. భారత్ తొలి ఇన్నింగ్స్ ను 115.1 ఓవర్లలో ఆరు వికెట్లకు 603 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. రిచా ఘోష్ 86, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ 69 పరుగులు చేశారు.

NSD

**SANJIO DP-I 29.06.2024**

**PM HM-AMARNATH YATRA**

Prime Minister Narendra Modi has conveyed best wishes to all the pilgrims on the commencement of the holy Amarnath Yatra. In a social media post, Mr Modi said, this yatra associated with the darshan and worship of Baba Barfani infuses immense energy in the devotees of Lord

Shiva. He wished that all the devotees will prosper with the blessings of Baba Barfani. Conveying Best wishes to devotees, Home Minister Amit Shah said, Shri Amarnath Yatra is an eternal symbol of the traditionalism and continuity of Indian culture. He said, under the leadership of Prime Minister Narendra Modi, Government is committed for the safe, smooth and pleasant journey of the devotees and has made every possible arrangement to ensure that the devotees do not face any inconvenience.

**<><> ANUPAM/1337**

SANJIO/SK DP-I 29.06.2024

**J&K: AMARNATH YATRA**

In the Kashmir Valley, the annual pilgrimage to the holy Cave shrine of Shri Amarnath Ji in upper Himalayas has formally commenced this morning. The 52-day long Yatra will culminate on the auspicious occasion of Shravan Poornima on 19th of August this year. More from our Srinagar Correspondent........

(V/C: SUNIL KOUL)

Amid chanting of Bum Bum Bole, Har Har Mahadev, Bookhe ko Ann Pyase ko Paani, the second batch of Shri Amarnath Ji Yatris who had left Jammu Base Camp in the wee hours today has entered the Kashmir Valley, this afternoon. As per the reports last came in, more than three thousand Yatris have paid their obeisance at the holy cave. Majority of the Yatris who paid obeisance today include those who reached the holy cave via Chopper service. The Yatra is progressing smoothly on both the Yatra routes and it is expected that about seven to eight thousand Yatris shall pay their obeisance to the naturally formed ice Shivlingam in the holy cave located at an altitude of about 12,756 feet above the sea level, by this evening.

The Amarnath Ji Yatra which takes place every year amid tight security and vigil, has two routes, the traditional 48 kilometres long Nunwan-Pahalgam route in Anantnag district and the 14 kilometres long, shorter but steep Baltal route in Ganderbal district. Meanwhile, elaborate security arrangements have been put in place by the UT administration to ensure safe and smooth conduct of Yatra this year. This is Sunil Koul for Akashwani News from Srinagar.

<><>Sunil Koul/Srinagar/Mail/1351

**SANJIO : PAWAN DP-I 29.06.2024**

**REV LADAKH-TANK ACCIDENT**

Five Army soldiers were killed during a tank warfare exercise in the Ladakh region last night when the stream through which the tanks were passing suddenly got flooded. An exercise of tank warfare was going on in the Daulat Beg Ode area near the line of actual control (LAC). In an Official Statement, defense spoke person in Leh said the mishap occurred while deinducting from a military training activity, an army T-72 tank got struck in the Shyok River, near Saser Brangsa, Eastern Ladakh due to sudden increase in the water level. Rescue teams rushed to the location, but due to high current and water levels, the rescue mission didn't succeed and the tank crew lost their lives. In Indian Army regrets loss of five brave personnel.

<><><**YANGCHAN DOLMA/LEH/MAIL/1256 HRS**

**KGS EP-I 29-06-2024**

**JDU SANJAY JHA**

Janata Dal United today appointed Rajya Sabha MP and party leader Sanjay Jha as the party national executive president. Mr Jha was appointed at the party's national executive meeting that featured JD(U) MPs, ministers, executive members, general secretaries, secretaries and state presidents. Talking to media after his appointment, Mr Jha said that the party will try to expand in the coming times with the 2025 Assembly elections in Bihar in mind. He asserted that the party will once again form the government and added that the NDA's impressive performance in the recently held Lok Sabha elections is a proof of the people's will. Mr Jha also declared that JD(U) will also contest the Assembly elections in Jharkhand this year. Meanwhile JD(U) has also sought special category status or special financial package from the Union government for Bihar. After the party's national executive meeting, Bihar Minister and JD(U) leader Dr Ashok Choudhary said that the special status and special package for Bihar is an old demand and still existent demand for JD(U) . He added that the party leaders in Lok Sabha and Rajya Sabha will soon meet Prime Minister Narendra Modi to put forth their point.

**<><>ADARSH/1534**

**SANJIO/SK DP-I 29.06.2024**

**GAJENDRA SINGH SHEKHAWAT-CULTURE**

Union Culture Minister Gajendra Singh Shekhawat asserted that the Yug Yugeen Bharat Museum would showcase the journey of the country. Attending the last day of the Indo - French collaborative capacity building workshop on the Yuga Yugeen Bharat Museum held at Bharat Mandapam today, Mr. Shekhawat said that it is the dream project of Prime Minister Narendra Modi. He said that the proposed museum would showcase the past , present and future of the country. The Union minister said that he is committed to translate the dream of the museum into reality and all efforts are being made in this direction. Addressing the event , Culture Secretary Govind Mohan said that this museum is to showcase India's rich art,culture and heritage. He hoped that the upcoming museum would inspire the generations to come.

**<><>MANAS/DELHI/MAIL/1354**

**KGS EP-I 29-06-2024**

**REV. KEJRIWAL-BAIL**

**A Delhi court today sent Delhi Chief Minister Arvind Kejriwal to judicial custody till July 12 in a corruption case linked to the alleged liquor policy case, after his three-day custody with the Central Bureau of Investigation (CBI) ended today.** CM Kejriwal, on June 26, was sent to CBI custody for three days by Rouse Avenue Court on the agency's application seeking custody of the Aam Aadmi Party Chief for interrogation. Earlier that day, CM Kejriwal was formally arrested by the CBI when he was produced before vacation judge Amitabh Rawat. In a related development, the AAP supremo had withdrawn his plea filed before the Supreme Court challenging the interim stay ordered by the Delhi High Court on his release on bail in the money laundering case linked to the alleged liquor policy scam case. Senior advocate Abhishek Manu Singhvi, representing Kejriwal, submitted before a vacation bench of Justices Manoj Misra and SVN Bhatti that a fresh plea would be moved before the apex court in view of the latest decision of the Delhi High Court staying the trial court order granting bail to CM Kejriwal in the money laundering case.

IANS/veerendra/1732 hrs

**KGS EP-II 29-06-2024**

**AFGHAN-LANDSLIDE**

At least two people died and six others injured as a landslide hit a village in north Afghanistan's Badakhshan province, today. State-run media Bakhtar News Agency reported that the natural disaster happened

yesterday evening in the province's Yamgan district when the landslide swept through a residential house. Additionally, the natural disaster also damaged 16 residential houses in the region.

IANS/veerendra/1751 hrs

**KGS:MEENU EP-I 29.06.2024**

**BIHAR CBI NEET**

In Bihar, CBI today brought three arrested accused in alleged NEET UG Entrance exam question paper leak case to Patna for further investigation. The three accused arrested yesterday from Jharkhand in this case were taken to a Hospital in Patna this afternoon for medical test. CBI has arrested Principal of examination centre of Hazaribgah Oasis School Ehsanul Haque, Vice Principal Imtiazul Haque and a local journalist Jamaluddin in this case. After getting remand from designated CBI court, the agency has brought them to Patna for interrogation. After taking over the investigation of the case from EOU of Bihar police, the CBI has made five arrests from Bihar and Jharkhand so far.

<>**DHARMENDRA/PATNA/MAIL/1801HRS.**